మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం - 13 - ఏప్రిల్ - 2026 : పేజీలు 8

## 17న హైదరాబాద్‌లో గోల్డెన్‌మార్క్ ఫర్టికెమ్ ప్రైవేట్ లిమిటెడ్ వార్షిక డీలర్స్‌ల సమావేశం



- తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి రఘువీరారెడ్డిలకు ఆహ్వానం
- గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ వ్యవస్థాపకుడు సిఇఓ మోహన్ కుమార్



**మడకశిర,ఏప్రిల్ 12,మనంన్యూస్:** ఇదే నెల 17న హైదరాబాద్‌లో జరిగే గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న వార్షికత్సవ డీలర్స్‌ల ప్రత్యేక సమా వేశానికి

మిగతా 2లో

## వెరైటీ వీఆర్వో...

# ప్రతి పనికి రేటు సపరేటే..!

- కార్యాలయానికి ఆయనో డిక్టేటర్‌గా ఫీలింగ్
- రీడింగు రైటింగ్ లేని ఉద్యోగిగా ఫేమస్
- ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
- అన్నీ తెలిసి మౌనంగా ఉన్నతాధికారులు




**బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 12 మనంన్యూస్:** చదివేకిరాదురాసేకిఅంతకన్నా రాదు. వీఆర్ఏగా అడ్డదారిలో ఉద్యోగం లోకి చేరి వీఆర్వోగా ఎదిగాడు. అయితే ఆయన పనితీరులో ఏమైనా మార్పు వచ్చిందా అంటే అదీ లేదు. ప్రభుత్వం ఇస్తున్న జీతం సరిపోలేదనీ కార్యాలయానికి వచ్చే రైతులను కాసుల కోసం పీల్చి పిప్పి చేస్తు న్నాడట. చిన్నపనికూడా కార్యాలయం చుట్టూ పదేపదే తిప్పుకుంటూ డబ్బులు ఇచ్చాకే చేస్తున్నాడు అన్న బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలోనే పలువురు నుండి

మిగతా 2లో







## అనంతలో.. ఎందరికో

# ఆపాదం బినామీ !

- ఆ సొసైటీ బ్యాంకుల్లో అక్రమాస్తిపరుల ఆస్తులు
- అనధికారిక కమర్షియల్ భవంతుల్లో ఆయనకో వాటా !
- ఏ ప్రభుత్వమైనా నేతల పీఏలను వాడుకోవడంలో దిట్ట !
- వైట్ కాలర్ వేషంలో అందరినీ బురిడీ
- ఆ నాలుగేళ్ళలో అమాంతం రూ.కోట్లలో పెరిగిన ఆస్తులు
- నాడు ఓ ఎస్పీ చొక్కా చినిగేలా కొట్టినా.. మారని తీరు
- ఏసీబీ, విజి'లెన్స్' పెడితే.. ఎందరో ఉద్యోగుల అక్రమాస్తులు వెలుగులోకి..
- ఇదీ అనంతలో గలీజ్ పాదం బాగోతం

***అనంతపురం, ఏప్రిల్ 12 మనంన్యూస్ :***

ఆ పాదం ఎదిగింది. అందులో సందేహం ఏముంది. అయితే ఆ ఎదిగిన తీరుందే.. కాళ్లు ఒత్తి చెప్పులు పట్టి, పట్టిన కాళ్లను కిందికేసి తొక్కేసి రూ. నెలసరి 600 జీతం నుండి నేడు కారు పార్కింగ్ స్థలాన్ని రూ.కోటి రూపాయలు పెట్టి కొనేంత స్థాయికి ఎదిగింది. ఎలా ఎదిగాడప్ప అంటే ఆ నాలుగేళ్లలో.. ఆయన చేసిన పనులు అన్నీ ఇన్నీ కాదు. వక్రబుద్ధితో ఆ'పాదం' తప్పుడు అడుగులు వేసి ప్రభుత్వం ఏదైనా ఆయా నేతల వ్యక్తిగత సహాయకులను (పీఏలను) అక్రమ ఆస్తులకు వారధులుగా వాడుకొని అనంతలో ఎన్నో తప్పుడు పనులు చేస్తోంది. రాష్ట్రంలోని కొందరికి జిల్లాలో పలువురి అక్రమాస్తిపరుల ఆస్తులను ఆ సొసైటీ బ్యాంకుల్లో డిపాజిట్లు చేయిస్తూ.. ఇతర రాష్ట్రాల నుండి అనంతకు వచ్చే పలువురు ప్రముఖులకు రెడ్ కార్పెట్ వేస్తూ.. అనధికారిక కమర్షియల్ భవంతులను ప్రోత్సహిస్తూ.. వారికే తెలియకుండా ఆయనో వాటా సంపాదించుకుంటున్నాడట. అది కూడా బాహ్య ప్రపంచంలో వైట్ కాలర్ వేషంలో అందరినీ బురిడీ కొట్టిస్తున్న తీరు మాటల్లో చెప్పలేని వర్ణనాతీతం. తాను అనంతలో అందరికీ తెలిసిన వ్యక్తి అంటూ.. చలామణి అవుతూ ఒకానొక సందర్భంలో ఆయన, ఆయన చుట్టూ ఉన్నవారు చేసిన ఓ ఉద్యమ సమయంలో పోలీసులపై

-మిగతా 2లో

## పిల్లలకు నాట్యము, సంగీతము నేర్పించండి




- పది వేల మంది శిష్యులు ఉన్న మహోన్నత మూర్తి సంధ్యమూర్తి
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఏప్రిల్ 12 మనంన్యూస్ :** అనంతపురం పట్టణంలోని కృష్ణ కళామందిరం నందుసంధ్యామూర్తిఆధ్వర్యంలోఆదివారం నిర్వహించినసంధ్యాపరంపరకార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపి మాట్లాడుతూ జిల్లాలో దాదాపు పదివేల మంది నాట్యంలోశిష్యులనుతయారు చేసినటువంటి సంధ్య మూర్తిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి సాంస్కృతిక కలలైన నాట్యము,సంగీతమువంటివాటినితప్పక నేర్పించాలని, విద్యతో పాటు కలలను నేర్చుకోవడం ద్వారా పిల్లల్లో మానసిక, శారీరక సామర్థ్యాలు పెరిగి ఉన్నత అవకాశాలు లభిస్తాయని

మిగతా 2లో




# దేవాదాయ భూములు కబ్జా...

- పట్టించుకోని అధికారులు
- గుడిసెకు 10 వేలు అంటూ టెండర్ పద్ధతిలో దేవాదాయ భూములు అమ్మకాలు



**గుత్తి ఏప్రిల్ 12 (మనంన్యూస్) :** గుత్తి పట్టణం సర్వేనెంబర్ 327 విస్తీర్ణం 4.37 ఎకరాలు పుష్పగిరి మఠం సంబంధించిన ఎండోమెంట్ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి మొదటిగా గుడిసెలు వేసుకున్నారు. తర్వాత ఈ భూమిలో పట్టాలు ఇవ్వండి అని చెప్పి ఎమ్మార్వోకి వినతి పత్రాలు ఇచ్చారు. ఎమ్మార్వో ఎండోమెంట్ భూమిలో

మిగతా 2లో

# గ్రామస్థులచే వ్యక్తి హత్య



**చిలమత్తూరు, ఏప్రిల్ 12, మనంన్యూస్ :** మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయతీ గాడ్రాళ్లపల్లిలో దారుణ ఘటన జరిగింది. గ్రామస్తుల దాడిలో బావిరెడ్డి (48) అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలోని బావిరెడ్డి వాహనాల అద్దాలు పగలగొట్టడం, హంగామా సృష్టించడం వంటి కార్యకలాపాలకు పాల్పడేవాడు. శనివారం రాత్రి అదే తరహాలో ఓ లారీ అద్దాలు ధ్వంసం చేశాడు. గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బావిరెడ్డి పంట పొలాల్లోకి పారిపోయి, రాత్రంతా

మిగతా 2లో

## 17న హైదరాబాద్‌లో గోల్డెన్‌మార్క్ ఫర్ట్‌కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ వార్షిక డీలర్స్‌ల సమావేశం

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్ర మలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి డాక్టర్, రఘువీరారెడ్డి,తన వ్యక్తిగత సహాయకుడు సుబ్బారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానించినట్లు గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ ప్రవేట్ లిమిటెడ్‌సంస్థవ్యవస్థాపకుడు,సిఇఓ జిఎచ్ మోహన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో అయన మాట్లాడుతూ ఇదే నెల 17న శుక్రవారం హైదరాబాద్ లోని సెలబ్రిటీ రీసార్ట్ లో ఉదయం 10గంటలకు 2025,26వ ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి సంస్థ డీలర్స్ లప్రత్యేక సమావేశంను నిర్వహించనున్నట్లు అయన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు,మాజీ మంత్రి రఘువీరా రెడ్డిలు మాట్లాడుతూసంస్థ భవిష్యత్ కార్యాచరణ, వ్యవసాయరంగంలోనూ తన ఆవిష్కరణలు,వ్యాపారవిస్తరణతదితర అంశాలు పట్ల చర్చించారు. సంస్థ అభివృద్ధికి తమ శుభాకాంక్షలు తెలియ జేశారని గోల్డెన్‌మార్క్ పర్ట్ కెమ్‌ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాప కుడు,సి ఈఓ మోహన్ కుమార్ తెలిపారు.

## దేవా దాయ భూములు కబ్జా ... పట్టించుకోని అధికారులు

పట్టాలు ఇవ్వడానికి వీలు కాదని చెప్పి స్పష్టంగా చెప్పారు కానీ కొందరు గుడిసెకి 10 వేలు వసూలు చేసి రెవెన్యూ ద్వారా పట్టాలు చేపిస్తామని చెప్పి ప్రజల దగ్గర ఒక్కొక్కరి నుంచి 10 వేల రూపాయలు వసూలు ఈ ఎండోమెంట్ భూమిలో మొదటిగా బండలు నాటి తర్వాత రేకులతో షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ అక్రమ కట్టడాలపై ఎండోమెంట్స్ శాఖవారు గుత్తి తాసిల్దార్ కి ఫిర్యాదు చేయగా తాసిల్దార్ ఆర్డీవో సహకారంతో గతంలో అక్రమ కట్టడాన్ని తొలగించాలని చెప్పి మున్సిపాలిటీ వారికి ఆదేశాలు ఇచ్చారు. దానితోపాటు పోలీస్ శాఖ వారికి అక్రమ కట్టడాలు కట్టిన వారిపై కేసు నమోదు చేసి అక్రమ కట్టడాలు జరగకుండా భద్రత కలిగించాలని పోలీస్ శాఖ వారిని కూడా కోరారు. వీళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులుఈ అక్రమ కట్టడాలని తొలగించి దేవా దాయ భూములను కాపాడాలని చెప్పి గుత్తి పట్టణ మరియు మండల ప్రజలు కోరారు.

## గ్రామస్థులచే వ్యక్తి హత్య

అక్కడే నిద్రించాడు. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో ఇదే గ్రామానికి చెందిన నేసే నారాయణప్ప పశువుల మేత కోసం వెళ్తుంటే రాత్రంతా పొలాల్లోనే ఉన్న బావిరెడ్డి తారసపడ్డాడు. ఆకస్మికంగా నారాయణప్ప చేతిలోని కొడవలతోనే నారాయణప్ప చేతిని తీవ్ర గాయపరిచాడు. దీంతో నారాయణప్ప గ్రామంలోకి పరుగు తీశాడు. నారాయణప్పను వెంబడిస్తూ బావిరెడ్డి వచ్చాడు. నారాయణప్పను కాపాడే క్రమంలో గ్రామస్థులు బావిరెడ్డిని బందించారు. దీంతో గ్రామస్థులు కొందరు కోపోద్రేకులై బావిరెడ్డిపై దాడి చేశారు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడ్డ బావిరెడ్డి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందడంతో పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. హత్యకు గురైన బావిరెడ్డి 15 ఏళ్ల క్రితం జరిగిన హత్య కేసులో ముద్దాయి. ఆరు సంవత్సరాలు జైలు శిక్ష కూడా పడింది. అప్పటి నుంచి అతను మానసిక స్థిమితం కోల్పోయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. 2024లో కూడా ఇదే తరహాలో వాహనాలపై దాడి చేసిన ఘటనలో కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. నేడు జరిగిన ఘటనపై బావిరెడ్డి తమ్ముడు శివారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ ఆంజనేయులు, ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపారు.

## పిల్లలకు నాట్యము, సంగీతము నేర్పించండి

ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ తెలియజేశారు. నృత్య కళలకు కృషి చేస్తున్నటువంటి సంధ్య మూర్తి గొప్పవారని తెలిపారు. కలల కోసం శ్రీ నిత్య కళా నిలయం ఎంతో కృషి చేస్తుందని ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోల గారు, నాగ సాయి హిమజ, ఆల్ ఇండియా రేడియో హారిక పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అనంతలో.. ఎందరికో ఆ‘పాదం‘ బినామీ !




మొదటి పేజీ తరువాయి

రాళ్ల రువ్వి ఏకంగా అప్పటి జిల్లా ఎస్పీ చేతుల్లోని లాటితో చితకబాదించుకున్నాడనీ తెలిసింది. అయితేఆదెబ్బలకైనా మారాడా అంటే ఈయనలోని వక్రబుద్ధి, అక్రమాస్తుల పోగు ఎందరో అమాయకులను సైతం అక్రమస్తుల కేసుల్లోకి బిగించేలా తయారవుతుందన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**అనధికారిక కమర్షియల్ భవంతుల్లో ఆయనకో వాటా...**

అనంతపురం నగరం పై అవగాహన లేని ఇతర రాష్ట్రాల ప్రముఖ వ్యాపారవేత్తలను ఎరవేసి అతని వైపు లాక్కొని వారి ద్వారా వ్యాపారాల్లో పెట్టుబడులంటూ ఒక్క అనంతనగరంలోనే నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా కమర్షియల్ అనధికారిక భవంతులను ప్రోత్సహించాడు అందునుండి కనిపించని కాసింత వాటాను కూడా ఉత్త పుణ్యానికి నెలసరి పొందుతున్నాడు. ఈ విషయం అనంతనగరంలోని పలువురు ప్రముఖులకు కూడా విధితమే. ఇదే కాక ఎస్ఎస్ బిఎన్ కళాశాల నిర్వాహకుడు పి ఎల్ ఎన్. రెడ్డి లాంటి ప్రముఖులను సైతం ఎలా మెప్పిస్తున్నాడో గానీ వారి ఆస్తులను సైతం ఆయనకు సంబం ధించిన మాక్ సొసైటీ బ్యాంకుల్లో నిక్షిప్తం చేయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి రెడ్లు ఎందరో, కుల ప్రాతిపదికన ఆర్థికంగా, సామాజికంగా ఉన్న వారిని ఎంచుకొని మరి ఆయన అనుకుంటున్నా ఆ టార్గెట్ రీచ్ అవుతున్నాడని తెలిసింది.

**ప్రభుత్వం ఏదైనా ఆ“పాదం గలీజు పనులకు ఆ నేతల పిఏలే వారధులుగా...**

అదే సోది, ఆ పాదం ది అదే నోటి దూల, ఆ ఎమ్మెల్యేకి నేనే టికెట్ ఇప్పించా, ఆ మాజీ లకు నేనే టికెట్ రాకుండా చేశా, ఆయన గెలవడానికి నేనే కారకుడిని, వారు ఓడిపోవడానికి నేనే చాలా కష్టపడ్డా అంటూ లేనివి ఉన్నవి అన్నీ కలిపి చెబుతూ పలువురు వద్ద తానేదో గొప్ప వైట్ కాలర్ వ్యక్తి అన్నట్లుగా ప్రచారం చేసుకుంటూ వారిని సైతం నమ్మించేందుకు ఎమ్మెల్యేల వ్యక్తిగత సహాయకులతోను,వారిబంధువులతోనూ సంబంధాలు పెట్టుకుంటూ నేరుగా చరవాణితో వారితో మాట్లాడుతూ అందరినీ నమ్మిస్తూ వంచిస్తున్నాడని తెలిసింది. అందులో భాగంగానే ఇటీవల అనంతపురానికి చెందిన ఓ ముఖ్య ప్రజా ప్రతినిధికి వ్యక్తిగత సహాయకుడితోను, (పిఏ ) అతని సోదరుడితోనూ బాగా పరిచయాలు పెంచుకొని కొన్ని చేయకూడని పనులు చేస్తున్నాడని తెలిసింది. ఇలాంటి గలీజ్ ఆపాదంతో సన్నిహిత సంబంధాల కారణంగానే పాపం ఆపిఎపై ప్రముఖ దినపత్రిక కథనం కూడా రాసింది. కాదు కాదు రాయించారు కూడా. అయితే అన్నిటికీ కారకుడైన



ఆపాదం డైరెక్షన్లో ఆ వెంకటేష్...క్లాక్ టవర్ జ్యోతి బుక్ స్టాల్ పక్కన..ఎలాంటి సెట్ బ్యాక్స్ వదలకుండా ప్లానింగ్ నిబంధనలు గాలికి ఊడిపడే ఆ భారీ షెడ్ పక్కనే పాఠశాల చిన్నారులు




అసలైన ఆయన(పిఏ )సోదరుడిని మాత్రం వదిలేశారనిఈయన అందరి వద్ద చర్చించుకోవడం కనిపించింది. మరి ఇలాంటి గలీజ్ పాదాలను వారెలా నమ్మి ముందుకు పోతున్నారో అంతు పట్టకుండా పోతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఆపాదం అక్రమాలు చాలానే ( లింగాల ప్రతిష్ట పేరుతో రాత్రికి రాత్రే రూ,కోట్లు సంపాదించాలనే దురాశ ) వాటన్నింటినీ, ఆ మాక్ సొసైటీ బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టిన ఆ ప్రముఖులు ఎవరు?, ఈయన ఏఏ కమర్షియల్ భవంతి నుండి అనంతలో వాటాలు పొందుతున్నాడు, అసలు ఈయన సంపాదించిన ఆస్తులు ఎంత, ఏ విధంగా అన్ని కోట్లు సంపాదించాడు, ఈయన వెనకున్న ఆ ప్రముఖులు ఎవరు, వాటన్నింటిని మనం మరొ కథనంలో పాఠకులకు తెలియజేసే ప్రయత్నం చేస్తాము.

**హెచ్చరిక నోటీసులు జారీ చేశాము.**
**.- టౌన్ ప్లానింగ్ అధికారి ఓంకార్**

అనంత నగరంలోని ఆయన డైరెక్షన్లో నడిచిన ఆ అనధికారిక భవంతులను మరోసారి పరిశీలిస్తాము, అంతకుముందు పాఠశాల విద్యార్థులకు ప్రమాదంగా ఉందని, ప్లానింగ్ నిబంధనలు ఉల్లంఘించిన సెట్ బ్యాక్స్ పాటించకుండా ఏర్పాటు అవుతున్న ఆ భారీ షెడ్డు కమర్షియల్ నిర్మాణానికి సంబంధించి నోటీసులు కూడా జారీ చేశామని, ప్రస్తుతం పనులు ఆపేశామని టౌన్ ప్లానింగ్ అధికారి చెబుతున్నప్పటికీ, ఆయన సెలవులో మూడు రోజుల పాటు వెళ్లిపోవడంతో ఇక్కడ నిర్మాణ పనులు శరవేగంగా సాగడంపై మళ్లీ మనం ఆయన దృష్టికి తీసుకొని పోగా తాను వచ్చిన తర్వాత చర్యలు తప్పకుండా తీసుకుంటామని, నగరపాలక ప్లానింగ్ నిబంధనలు పాటించకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలియజేశాడు మరి ఏమాత్రం పాటిస్తాడో వేచి చూడాల్సి ఉంది.

## నూతన వివాహ శుభ కార్యక్రమానికి హాజరైన విశ్వ

**కూడేరు ఏప్రిల్ 12 (మనంన్యూస్)** : మండల పరిధిలోని మరుట్ల 3వ కాలనీలోని కూడేరు మండల సింగిల్ విండో డైరెక్టర్ నల్ల బోతుల సత్య నారాయణ ఏకైక పుత్రిక తేజశ్రీ ఓబులపతి వివాహా శుభ కార్యానికి వైఎస్ఆర్సిపి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూటీ వైస్ ఎంపీపీ దేవా వీరన్న మల్లికార్జున వైఎస్ఆర్సిపి నాయకులు నరసింహులు ఇప్పేరు గ్రామ కమిటీ అధ్యక్షుడు వన్నూరు స్వామి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెరైటీ విఆర్వో... ప్రతి పనికి రేటు సపరేటే!

మొదటిపేజీ తరువాయి...

లంచాలు తీసుకొని ఈ వీఆర్వో ఆదాయానికి మించిన ఆస్తులను సంపాదించాడని సమాచారం. ఎవరా వీఆర్వో ఆ వివరాలుకెళ్తే... అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం మండలంలో దశాబ్దాల కాలంగా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ నుండి విలేజ్ రెవెన్యూ అధికారిగా ఎదిగిన ఓ అధికారి పని తీరు తెన్నులు ఇది.. పదోన్నతి పొంది సంవత్సరాలు గడుస్తున్న ఆయన పనితీరులో మాత్రం కొంచెం కూడా మార్పు కనిపించడం లేదని కార్యాలయ సిబ్బంది బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఎవరికైనా సమస్య ఉందని ఆ విఆర్వో దగ్గరకు వెళ్తే కనీసం ఆ రైతులు చెబుతున్న సమస్యలను ఆపై అధికారులకు చెప్పడం కూడా తెలియని ఆ విఆర్ఓ కొన్ని సంవత్సరాలుగా ఈ ఉద్యోగాన్ని ఎలా నెట్టుకొస్తున్నాడో అని కార్యాలయం మొత్తం చర్చించుకుంటుంది. ఇక్కడ మరో కోస మెరుపు ఏమిటంటే ఆ వీఆర్వో గత ప్రభుత్వంలో పనిచేసిన రెవెన్యూ విలేజ్ కే ఇప్పుడు కూడా అదే రెవెన్యూ విలేజ్ కి పని చేయడం అందర్నీ ఆశ్చర్య పరుస్తున్న విషయం,మరొక విషయం ఏమిటంటే గబ్బిలాలు అదేదో చెట్టుని పట్టుకొని వేలాడుతున్నట్టు అతను దశాబ్ద కాలం నుంచి ఈ మండలాన్ని వదిలిపెట్టకుండా ఉన్నట్టు సమాచారం.

అక్రమ సంపాదనతో విలాస జీవితం.... విధి నిర్వహణ సరిగా చేయడం రాని ఈ అధికారి జీవితాన్ని మాత్రం విలాసవంతంగా జీవించేస్తున్నాడట. అక్రమ సంపాదనతో అనంతపురంలో అత్యంత ఖరీదైన రెండు ఇళ్లను కొన్నాడని కార్యాలయ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి, ఆ ఇల్లు అనంతపురంలో ఎక్కడున్నాయి ఎంత ఖరీదు చేస్తాయో వచ్చే తదుపరి సంచికలో సాక్షాధారాలతో సహా వివరించే ప్రయత్నం చేద్దాము. చదవడం సరిగ్గా రాని ఆ విఆర్ఓ తహసిల్దార్ కు, డిప్యూటీ తహసిల్దార్ కు కూడా సలహాలు సూచనలు ఇస్తున్నాడని కొంతమంది చెవులు కొరుక్కుంటున్నారు, ఏంటి ఈ విచిత్రం అని తహసిల్దారును వివరణ కోరగా చెవిటి వాని ముందు శంఖం ఊదిన ఆ వీఆర్వో నుంచి ఖచ్చితమైన పని ఆశించిన రెండు ఒకటేనని చెప్పుకొచ్చాడు. మరి ఇలాంటి విఆర్ఓ వల్ల రైతులు ఇబ్బందులు పడాల్సిందేనా, జిల్లా అధికారులు చొరవ చూపే ఆ విఆర్ఓ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాల్సి ఉంది.

# రైతే రాజు అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం నల్లబోతుల ఎర్రీస్వామి జీవన కథనం





- ముగ్గురు కూతుళ్ళకు అంగరంగ వైభవంగా వివాహం చేసి 60 సంవత్సరాల వయసులో కూడా దిగ్విజయంగా సాగిస్తున్న వైనం
- వ్యవసాయం దండగా అన్న వారికి మనం న్యూస్ ప్రత్యేక కథనం

**కూడేరు ఏప్రిల్ 12 (మనంన్యూస్):** వ్యవసాయం దండగ అన్న వారికి భూమినీ నమ్ముకున్న వారికి ఎప్పటికీ నష్టపోదు అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం చూపిస్తూ మనం న్యూస్ ప్రత్యేక కథనం మండల పరిధిలోని 3వ కాలనీ లోని నల్ల బోతుల ఎర్రీస్వామి జీవన కథనం 60సంవత్సరాల వయసున్న ఎర్రీస్వామి కు భార్య జయమ్మ ముగ్గురు కూతుర్లు ఉన్నారు.అతనికి 5ఎకరాలు భూమి ఉంది.దాదాపుగా 45సంవత్సరాలుగా వ్యవసాయం సాగుచేస్తూ చీనీ మరియు వేరుసెనగ పంటల్లో దిగుబడిని ఆశిస్తూ దిగ్విజయంగా రాణిస్తూ ఉన్నాడు.వాస్తవానికి అతని నిజ జీవితం లో కూడా అటు పోటులు చీనీ పంట వేసిన మొదటి 5వ సంవత్సరం లో తణుకు ఉన్న బోరు బావిలో నీళ్ళు తగ్గాయి.ఐనప్పటికీ తను నిరాశ పడలేదు తన అన్న నరసింహులు సాయంతో తన నీటిని తన చెట్ల కి కాపాడుతూ చెట్లను బ్రతికిస్తూ వచ్చాడు.తన యొక్క ధైర్యానికి తన భార్య జయమ్మ ధైర్యాన్ని ఇస్తూ ముందుకు సాగారు. వారి ప్రయత్నానికి భూదేవి సైతం అండగా నిలబడింది. ఉన్న చీనీ చెట్లు బాగా పెరగడం తో ఒక బోరు ప్రయత్నం చేశారు.వారి ప్రయత్నానికి గంగమ్మ ఆసిసుళ్లు పుష్కలంగా లభించాయి.రెండున్నర అంచుల నీరు పడటంతో అప్పటి నుండి ఇప్పటి వరకు నీరు పుష్కలంగా అందుతున్నాయి.దీనితో ఎర్రీస్వామి పడిన కష్టానికి వచ్చిన పంటల దిగుబడి బాగా వస్తుంది. దీనిద్వారనే ముగ్గురు కూతుళ్ళకు అంగ రంగ వైభవంగా వివాహం చేసి గ్రామం లోనే ఔరా అనే విధంగా వ్యవసాయం సాగిస్తున్నాడు.దీని ద్వారా మనం వ్యవసాయం నమ్ముకున్న రైతులు ఎప్పుడు కుంగి పోకూడదు. ధైర్యం తో ముందుకు సాగితేనే ధనలక్ష్మి,మహాలక్ష్మి ,ధాన్య లక్ష్మీ,గంగమ్మ కటాక్షాలు ఎల్లపుడూ ఉంటాయి అని తెలుసుకోవాలి



# హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

– ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి



**అమరాపురం,ఏప్రిల్ 12,మనంన్యూస్:** అతి పురాతనమైన,నొళశీబరాజులు పాలించిన,ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు,పంచామృతభిషేకం జరిపి,వివిధ పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతవాసులే కాక,ఉమ్మడి అనంతపురము జిల్లా,కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు చెందినభక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ నళిని రంగేగౌడ్



**మడకశిర,ఏప్రిల్ 12,మనంన్యూస్:** మండలకేంద్రమైన అమరాపురం పట్టణశీలోని వీరశైవ కల్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగిన అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ,గౌడనకుంట గ్రామానికి చెందిన శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్‌డిఎ పిడి,టూరిజం జిల్లా అధికారి నరసయ్య అన్న కుమారుడి శుభ వివాహ రిసెప్షన్ కు రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బి.నళిని రంగేగౌడ్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుంచిటి వక్కలిగా అనుబంధ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు జి.రంగేగౌడ్ లు హాజరై నూతన వధువరులను దీవించారు.ఇరు కుటుంబాల సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియజేసారు.తమఆహ్వానం మన్నించివివాహవేడుకలకుహాజరైన ఆ ఇరువురికి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,ఎంపీటీసీ,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవ్వాల్సిన చోట ఇవ్వకుంటే పోవాల్సిన చోటికి పోతుంది

"మనం" పాఠకుల కోసం ప్రత్యేక ఈ కథనం



**మడకశిర,ఏప్రిల్ 12,మనంన్యూస్:** ఇవ్వాల్సిన చోట ఇవ్వకుంటే పోవాల్సిన చోటికి పోతుంది.దీన్ని సారాంశమే ఈ కథనం ప్రత్యేకత.మన జీవితంలో మనం సంపాదించేవి చాలా ఉంటాయి సమయం, ప్రతిభ, జ్ఞానం, ప్రభావం, పదవి, ఆస్తి, ధనం. ఇవన్నీ మనకు వచ్చినప్పుడు మనం వాటిని ?మన దగ్గరే నిలుపుకోవాలనిలి భావిస్తాం.కానీ జీవిత సత్యం ఏమిటంటే, ఏది వచ్చినా అది ఒక ప్రవాహం (ఫ్లో). ఆ ప్రవాహాన్ని ఎవరూ శాశ్వతంగా అడ్డుకోలేరు.మనకు వచ్చినది రెండు మార్గాల్లో ఒకటిగా మారుతుంది:మనమే స్వచ్ఛందంగా ఒక మంచి ప్రయోజనానికి ఇవ్వడం లేదా మనం ఇవ్వకపోతే, అది మరొక మార్గంలో మన దగ్గర నుంచి వెళ్లిపోవడంఇది ప్రకృతిలోని ఒక మౌలిక నియమం.మన "సమయం" మంచి పనులకు ఇవ్వకపోతే, అది వ్యర్థమైన పనుల్లో పోతుంది.మన లిప్రతిభలి సమాజానికి ఉపయోగపడకపోతే, అది గుర్తింపు లేకుండా మాయమవుతుంది.మన "జ్ఞానం" పంచుకోకపోతే, అది మనతోనే ముగుస్తుంది.మన "ధనం" ధర్మకార్యాలకు ఇవ్వకపోతే, అది అనుకోని ఖర్చుల రూపంలో పోతుంది.అందుకే ఒక మాట చెబుతున్నా:"ఇవ్వాల్సిన చోట ఇవ్వకుంటే, పోవాల్సిన చోటికి పోతుంది."మనము పట్టుకొని ఉంచితే మనకు అది భద్రతను ఇస్తుందని అనుకోవడం ఒక మాయ.నిజానికి, పట్టుకొని ఉంచే ప్రయత్నం మనలో భయం మరియు అసురక్షిత భావాన్ని మాత్రమే పెంచుతుంది.ప్రపంచం ఒక సంచలనం, ఒక నిరంతర ప్రవాహం.ఈ ప్రవాహంలో నిలిచిపోయేది ఏదీ లేదు.మన వద్ద ఉన్నదంతా కూడా ఎప్పటికో ఒకప్పుడు ముందుకు కదులుతుంది.అప్పుడు మనకు మిగిలే అసలు ఎంపిక ఏమిటంటే:మన వద్ద ఉన్నదానికి ఒక అర్థవంతమైన ప్రయోజనం కనుగొని, దానిని స్వచ్ఛందంగా సమర్పించడం.మన సమయం, ప్రతిభ, జ్ఞానం, ప్రభావం, సంపద ఇవన్నీ ఒక మంచి లక్ష్యానికి సమర్పించినప్పుడు మన జీవితం అర్థవంతమవుతుంది, మన హృదయం సంతృప్తితో నిండుతుంది,మరియు సమాజం కూడా అందులో ప్రయోజనం పొందుతుంది.మన చేతిలో ఉన్నదాన్ని కట్టిపడేయడానికి ప్రయత్నించకండి.దానికి సరైన దిశను ఇవ్వండి.ఎందుకంటే,వ్వాల్సిన చోట ఇవ్వకుంటే పోవాల్సిన చోటికి అది తప్పకుండా పోతుంది.

**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**
**తమ్మడేపల్లి అమరాపురం మండలం**



# శుభ వివాహ వేడుకల్లో జిల్లా టూరిజం శాఖ జిల్లా అధికారి డిఆర్‌డిఏ నరసయ్య

– శుభాకాంక్షలు తెలియజేసిన వెలుగు ఏపీఎం సీసీలు సిబ్బంది

**అమరాపురం,ఏప్రిల్ 12,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం లోని వీరశైవ కల్యాణమండపం లో శనివారం రాత్రి జరిగిన తన అన్న కుమారుడు శుభ వివాహ వేడుకల్లో టూరిజం శాఖ జిల్లా అధికారి,డి ఆర్ డి ఏపిడి నరసయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా జీవనోపాదుల డీపీఎం రామ్మోహన్,జిల్లాకు సంబందించిన వెలుగు అధికారులు,మడకశిర నియోజకవర్గంలోని ఏపీఎం,సీసీలు వెలుగు సిబ్బంది తదితరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.పీడీ నరసయ్యతో పాటు ఇరు కుటుంబ సభ్యులకు వారుశుభాకాంక్షలుతెలియజేసారు.అనంతరంవారుపెళ్లిభోజనంలో పాల్గొన్నారు.తమఆహ్వానం మన్నించి మాఅన్న కుమారుడి పెళ్లి వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పీడీ నరసయ్య పేరుపేరున ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలోవెలుగుఏపీఎంలుసురేష్,ముత్యాలు,సీసీలులక్ష్మీ కాంతారాజు, లక్ష్మీ నరసప్ప,భాస్కర్,నాగరాజు,సిబ్బంది అంజి యానిమెటర్లు,పాల్గొన్నారు.



# రొళ్ల ఎస్ఐగా నరసింహుడు



**రొళ్ల,ఏప్రిల్ 12,మనంన్యూస్:** రొళ్ల నూతన ఎస్ఐగా కె.నరసింహుడు ఆదివారం తన పదవి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది స్వాగత పలికారు.ఒక్కొక్కరే పరిచయం చేసుకున్నారు. బాధ్యతలను చేపట్టిన ఎస్ఐ నరసింహుడు మాట్లాడుతూశ్రీసత్యసాయిజిల్లాఎస్పీ ఎస్.సతీష్ కుమార్,పెనుకొండ డిఎస్పీ యు.నరసింగప్ప వారి ఆదేశాల మేరకు,రూరల్ సీఐ ఏ.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రొళ్ల మండలంలో పేకాట, మట్కా,కర్నాటక మద్యం అక్రమ అమ్మకాలు నిర్మూలన, తదితర అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు గట్టి చర్యలు చేపట్టానున్నట్లు అయన తెలిపారు.మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు అధికారులు,ప్రజాప్రతి నిధులు,అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు తమవంతు బాధ్యతగా పోలీసులకు సహకరించాల్సిందిగా ఎస్ఐ నరసింహుడు కోరారు.ఇక్కడ ఎస్ఐ పనిచేసిన స్వాతి బదలిపై వెళ్లగా, నరసింహుడు కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి రొళ్ల కు బదలిపై వచ్చారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి



**కూడేరు ఏప్రిల్ 12 (మనంన్యూస్)** : మండల పరిధిలోని మరుట్ల మూడవ కాలనీలో నల్లబోతుల సత్యనారాయణ ఏకైక కుమార్తె తేజశ్రీ ఓబుళపతి వివాహ శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నల్లబోతుల నరసింహులు నల్లబోతుల ఎర్రి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వైకాపా సీనియర్ నాయకుడు ఆకులేడు రామచంద్రారెడ్డి మృతి



**సింగనమల ఏప్రిల్ 12 మనం న్యూస్ :** శింగనమల మండలం ఆకులేడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు బాంధవుడు ఆకులేడు రామ చంద్రారెడ్డి స్వర్గస్తులైనారు.ఈయన కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. రాష్ట్ర విభ జనఅనంతరండాక్టర్వైయస్ ఆర్ కుటుం బంపైనున్న మమకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.గత కొద్దిరోజుల నుండి ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం మృతి చెందడం జరిగింది విషయం తెలుసు కున్న వైకాపా నేతలు ఆలూరు సాంబశివారెడ్డి,బొమ్మన శ్రీరామిరెడ్డి మరియు వైకాపా నాయకులు,కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోండి

– జనసేన సీనియర్ నాయకుడు వెంకటేష్ గుప్తా



**మడకశిర,ఏప్రిల్ 12,మనంన్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మవరం చిలకం మధుసూధనరెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యాలతో కూడిన పోస్టులు పెడుతూ బె దరింపులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని శిక్షించ వలసిందిగా మడకశిర జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తెలిపారు.ఆదివారం విలేకరులతోఅయన మాట్లాడుతూ మ ంచికి మారుపేరుగా అయనకు ప్రజల్లో అభిమానం రోజు రోజుకు పెరుగు తుందడంచూసిఓర్వలేకనేఇలాంటి బెదిరిం పులకు పాల్పడుతున్నారని అయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ప్రశాంతంగా ఉన్న ధర్మవరంలో ఇలాంటి సంఘ టనలుచోటుచేసుకోవడంచూస్తుంటేఎలాంటిపరిస్థితులకు దారి తీయక ముందే పోలీసులు తగినచర్యలుతీసుకోవాల్సిందిగా వెంకటేష్గుప్తాకోరారు.ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సిబిఎస్ఈ స్కూల్‌కు ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు

**- క్రీడలు.. గుణాత్మక విద్యలో వినూత్న ఆవిష్కరణలకు ప్రోత్సాహం**

**- గ్లోబల్ విద్యాసంస్థల నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన అవార్డు**




**అనంతపురం, ఏప్రిల్ 12 మనంన్యూస్ :** గ్లోబల్ సిబిఎస్ఈ స్కూల్ విద్యా రంగంలో వినూత్న ఆవిష్కరణలు, సృజనాత్మక బోధన విధానాలు అమలు చేస్తున్నందుకు గాను గ్లోబల్ సిబిఎస్ ఈ స్కూల్ మేనేజ్మెంట్‌కు బెంగళూరులో నేషనల్ ఇన్నోవేటివ్ అవార్డు 2026 అందజేశారు. గుణాత్మక విద్యతో పాటు క్రీడలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ నూతన ఆవిష్కరణ దిశగా గ్లోబల్ విద్యాసంస్థలు పయనిస్తుండడం.. ఆ విద్యాసంస్థల నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని విద్యావేత్తలు అంటున్నారు. అనంత విద్యార్థులకు చక్కటి విద్యావేదికగా ఉన్న గ్లోబల్ సిబిఎస్ ఈ విద్యాసంస్థలకు ఈ అవార్డు రావడం శుభ పరిణామం. ఈ అవార్డును స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు పి. ప్రతాప్ రెడ్డి, వై. మధుసూదన్ రెడ్డి, ఎస్. మాబు బాషా గౌరవంగా స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన నేషనల్ వైడ్ విద్యా నిపుణులు, పాఠశాల ప్రతినిధులు, పాల్గొన్నారు. విద్యలో నూతన ఆలోచనలు, సాంకేతికత వినియోగం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేసినందుకు ఈ అవార్డు ప్రదానం చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు.అవార్డు స్వీకరించిన అనంతరం మాబు భాష మాట్లాడుతూ.. ఈ గౌరవం మా మొత్తం టీమ్‌కు దక్కిందని.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరింత వినూత్న కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మధుసూదన్ రెడ్డి, పి.ప్రతాప్ రెడ్డి కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ గుర్తింపు తమకు మరింత బాధ్యతను కల్పించిందన్నారు. ఈ అవార్డు ద్వారా గ్లోబల్ సివిఎస్ఇ స్కూల్ దేశవ్యాప్తంగా విద్యా రంగంలో తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది.

## ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే రిషి పాఠశాల లక్ష్యం



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 12, మనంన్యూస్ :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధి విద్యతో పాటు సాంస్కృతిక కార్యకలాపాలు, నైతిక విలువలు కూడా ముఖ్యమని.... పాఠశాలలో సాధించిన విజయాలను వివరించి, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి విద్యార్థినీ విద్యార్థులను తీసుకెళ్లేం దుకు కృషి చేస్తామని పాఠశాల డీ.న్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ఎన్ ఎస్ గేట్‌కి వెళ్లే దారిలో ఉన్న రిషి విద్యాలయంలో మొదటి వార్షికోత్సవం అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ వేడుకకు పాఠశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రు లు మరియు ప్రముఖులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో దీపప్రజ్వలనతో వేడుకలను ఆరం భించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతోఅందరినీఆకట్టుకున్నారు. నృత్యాలు వంటి ప్రదర్శనలు తల్లిదండ్రులను మంత్ర ముగ్ధ లను చేశాయి. చిన్నారుల ప్రతిభ ప్రతీ ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది.ఈ తొలి వార్షికోత్సవానికి ప్రముఖులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజర య్యారు.ఈ సందర్భంగా పాఠశాల డీ.న్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, నైతిక విలువలను పాటించాలని సూచించారు.విద్యార్థులుక్రమశిక్షణతో చదువుకుని, నైతిక విలువలను పాటించాలని సూచించారు. సిఏఓ రవీంద్ర తన ప్రసంగంలో పాఠశాల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రధానోపాధ్యా యులు గోపినాథ్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవ త్సరంలో ప్రారంభించబోయే పిఎ్ మోడల్ విద్యా ర్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడు తుం దని వివరించారు. అలాగే స్పేస్ ల్యాబ్ గురించి వివరించి, దీని ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృక్పథం పెం పొందుతుం దనితెలిపారు.వైస్‌ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంవల్లే విద్యార్థులు విజయా లను సాధిస్తున్నారని అభినందించారు. ప్రతిభ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కనబరిచినవిద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేయడంతో పాటు, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులనుసత్కరించడంజరిగింది. అనంతరం భారీగా వచ్చిన తల్లిదండ్రులకు, విద్యార్థినీ విద్యార్థు లకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఓరంగారెడ్డిఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో రిషి విద్యాలయ వార్షికోత్సవం
- విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు
- విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి
- నైతిక విలువలతో పాటు సాంకేతిక విద్య అందిస్తాం






## పేదలను కార్పొరేట్లకు తాకట్టు పెడతామంటే ఎలా..?



**అనంతపురం, ఏప్రిల్ 12 మనంన్యూస్ :** లక్షలాదిమంది పేదల ఆకలి దప్పులు తీరుస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా నిర్వీర్యం చేసి, తిరిగి పేదలను మెట్రోపాలిన్ సిటీలకు వలస వెళ్లేలా చేయడం ద్వారా ఎన్‌డిఏ ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడతామంటే ఎలా..? ఇంతటి కుట్ర కోణం దాగి ఉన్న వి బి జి రాంజీ చట్టం పథకాన్ని రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏ విధంగా సమర్థిస్తుందని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ ప్రశ్నించారు. పేదల పక్షాన పోరాడుతూ.. సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య ఏపీ వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమానికి రమేష్ గౌడ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లా డుతూకరవు కాటకాలతో లక్షలాదిమంది పేదలు తమ కుటుంబాలను బ్రతికించుకు నేందుకు సొంత గ్రామాలను వదిలి గ్రామాల్ని బోసిపో తుంటే..గ్రామస్వరాజ్యంతీసుకురావాలన్న మహాత్మా గాంధీ సంకల్పాన్ని సాకారం చేసేం దుకు అప్పటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లా బండ్లపల్లిలో అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ, నాటి ముఖ్యమంత్రి ప్రియతమ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల హర్షధ్వానాల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారన్నారు. అప్పటినుండి గ్రామాలు వలసలకు దూరంగా పచ్చటి వాతావరణాన్ని రంగరించు కొని, తిరిగి గ్రామ స్వరాజ్యం వైపు పయనిస్తే.. వలసలు లేక మెట్రో సిటీలలోని కార్పొరేట్ల ప్రయోజనాలు ఏమవుతాయో అన్న బెంగతో కేం ద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్రమక్రమంగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుందని దుయ్యబట్టారు. ఇప్పటికే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ.. యథావిధిగా కేంద్రం వాటా 90 శాతం కేటాయించాలని,ఒత్తిడితెస్తూ.. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక అసెంబ్లీలలో ఆయా ప్రభుత్వాలు తీర్మానాలు చేస్తే.. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పం వేక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ గుడ్డి గుర్రాలకు పళ్ళు తోముతున్నారని రమేష్ గౌడ్ ఘాటుగా ప్రశ్నించారు. పేదల కడుపు కొట్టే కార్యక్రమాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయ కత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ఉపేక్షించదని, ఎన్డీఏ ప్రభుత్వ తీరును తూర్పారా బడుతూనే.. పేదల పక్షాన పోరాడుతున్న సిపిఐ పార్టీకి సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ.. తాము సైతం ఈ పోరు బాటలో భాగస్వాముల మవు తామని రమేష్ గౌడ్ విస్పష్టం చేశారు.

- ఉపాధి హామీ పథకం నిర్వీర్యంలో కుట్ర కోణం
- దక్షిణాది రాష్ట్రాలన్నీ అసెంబ్లీలో తీర్మానం చేస్తే...
- ఎన్డీఏలో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు ఎందుకు మౌనంగా ఉన్నారు..
- పేదల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఐ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘానికి వైసిపి సంపూర్ణ మద్దతు...
- ఎన్డీఏ తీరును తూర్పారబట్టిన వైసిపి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్ గౌడ్
- పేదల కడుపు కొడతామంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపేక్షించదని వ్యాఖ్య



# మనం దినపత్రిక బ్యూరో బోయ రవికి జన్మదిన శుభాకాంక్షలు

అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లా మనం దినపత్రిక రిపోర్టర్లు



**గోరంట్ల ఏప్రిల్ 12 మనంన్యూస్ :** పత్రికా రంగంలో విశిష్ట సేవలందిస్తూ, తన ప్రతిభ, పట్టుదల, నిబద్ధతతో మనం దినపత్రికకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లాల మనం దినపత్రిక బ్యూరో బోయ రవి జన్మదిన శుభ సందర్భంగా రవి కి ఉభయ జిల్లాల రిపోర్టర్లు సోషియల్ మీడియా వేదికగా ఆదివారం హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రవి బాధ్యతాయుతమైన నాయకత్వంతో పత్రిక అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రతి వార్తలో నాణ్యత, నిజాయితీ, సమయపాలన వంటి విలువలను కచ్చితంగా పాటించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని,ఆయన మార్గదర్శకత్వంలో మన దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే విశ్వసనీయ వేదికగా నిలిచిందని,పత్రికా ప్రతినిధులు, సిబ్బందికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తూ, వారి సామర్థ్యాలను మెరుగుపరచేందుకు మార్గనిర్దేశనం చేయడం ఆయన ప్రత్యేకతఅని,సహచరులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడం ద్వారా కార్యాలయంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించారని,ఆయన కృషి వల్ల పత్రిక ప్రతిష్ట రోజురోజుకు పెరుగుతూ, మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటోందని,రవి దూరదృష్టి, క్రమశిక్షణ, సేవాభావం పత్రికను విజయపథంలో నడుస్తున్నదని,సమాజంలోని సమస్యలను ప్రజల ముందు ఉంచి, వాటి పరిష్కారానికి దోహదపడే విధంగా వార్తలను అందించడం ద్వారా ఆయన పత్రికా రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నారని,ఈ శుభసందర్భంగా, రవి





మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు వారి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా అష్టైశ్వర్యాలతో ఉండాలని, ఆయన చేపట్టే ప్రతి కార్యం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని, రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా మని దేవుడు రవి ని ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో, సంతోషాలతో కాపాడాలని ఉభయ జిల్లాల రిపోర్టర్లు సోషియల్ మీడియా ద్వారా వారు కోరారు

# రత్నగిరి శ్రీ కొల్లాపురి మహాలక్ష్మిని దర్శించుకున్న జడ్పీటీసీ అనంతరాజు



**రొళ్ల,ఏప్రిల్ 12,మనంన్యూస్:** రొళ్ల మండలం,రత్నగిరి గ్రామంలో వెలసిన శ్రీ కొల్లాపురి మహాలక్ష్మిని ఆదివారం రొళ్ల జడ్పీటీసీ,కుంచిటి గర సంఘం అధ్యక్షుడు.బి.అనంతరాజు దర్శించుకున్నారు.ఈ సందర్బంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలను జరిపించి మహామంగళవారంహారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. దేవస్థానం అర్చకులు అమ్మవారి ప్రసాదం అందించి దీవించారు.అనంతరంరత్నగిరి మహా సంస్థానంవంశీయులుశ్రీరంగప్పరాజు శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.అమ్మవారి జాతర మహోత్సవాలను ఇటీవలే ఘనంగా నిర్వహించిన విషయం తెల్సిందే.ఈ నేపథ్యంలో జడ్పీటీసీ జాతరలో అందుబాటులో లేకపోవవడం ఆదివారం శ్రీ రంగప్పరాజు ఆహ్వానం మేరకు జడ్పీటీసీ రత్నగిరి చేరుకుని శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నగేష్,మంజునాథ్, నాగరాజు,రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు...వైద్యుల సూచన

- మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శిబిరం 5వ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది
- కంటి ఆపరేషన్లు పొందిన రోగులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ వీడియో కాల్ ముచ్చట
- 40 మందికి విజయవంతమైన కంటి ఆపరేషన్లు మంత్రి అభినందనలు
- రోగుల ఆనందమే నాకు ప్రేరణ మంత్రి సత్య కుమార్ యాదవ్
- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం మా లక్ష్యం మంత్రి సత్య కుమార్
- ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరిస్తాం మంత్రి సత్య కుమార్
- ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందించడమే నా ధ్యేయం మంత్రి సత్య కుమార్



**ధర్మవరం అర్బన్,ఏప్రిల్ 12, మనం న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్య సేవలనుమరింత మెరుగుపరచాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, చేపట్టిన చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి మంత్రి కార్యాలయం పేర్కొంది. మంత్రి చొరవతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం ఐదవ రోజు కూడా ఆదివారం విశేష స్పందనతో కొనసాగింది. ఈ శిబిరం ద్వారా ఇప్పటికే అనేక మంది కంటి సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందుతున్నారు. గత నాలుగు రోజులుగా నిర్వహించిన పరీక్షల్లో కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిలో 40 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిసత్యకుమార్‌యాదవ్, వీడియో కాల్ ద్వారా శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న రోగులతో మరియు శంకర నేత్రాలయ వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, శస్త్రచికిత్సల అనంతరం వారి అనుభవాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కంటి చూపు తిరిగి పొందిన ఆనందాన్ని వ్యక్తం చేసిన రోగులతో ముచ్చటిస్తూ, వారి సంతృప్తి తనకు మరింత ప్రేరణనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వారు చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలనే దిశగా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్యసేవలుఅందించేందుకుకృషి కొనసాగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా ఐదవ రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 99 మంది రోగులు పాల్గొనగా, అందులో 25 మందిని కంటిశుక్లంశస్త్రచికిత్సలకుఎంపిక చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికైన వారికి ఈనెల 16వ తేదీ వరకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించబడతాయని వెల్లడించింది. అదనంగా వివిధ దృష్టి లోపాలతో బాధపడుతున్న 20 మందిని మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు పేర్కొంది. ఈ శిబిరం ద్వారా ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెరుగుతోందని, ముఖ్యంగా పేద మరియు వృద్ధులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారిందని నిర్వాహకులుతెలిపారు.కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి పరీక్షలుచేయించుకోవాలనివైద్యులు సూచిస్తున్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్య రంగంలోమరింతవిస్తృత మార్పులు తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించను న్నాయని మంత్రి కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎం.ఈ.ఎస్.యు భాను ప్రకాష్ రెడ్డి, శంకరనేత్రాలయఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.






# గడ్డి వాము దగ్ధం

రూ.3 లక్షల గ్రాసం ఆహుతి



**పెద్దవడుగూరు ఏప్రిల్ 12 మనంన్యూస్ :** పెద్దవడుగూరు మండల కేంద్రానికి చెందిన రైతు గొల్ల గంగన్న గడ్డివాము ఆదివారం రాత్రి దగ్ధమయింది. ఈ ఘటనతో తనకు దాదాపు మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు గొల్ల గంగన్న ఆవేదన వ్యక్తం చేశాడు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజన్లు వచ్చేలోపే దాదాపుగా గడ్డివాము కాలిపోయింది. మూడు లక్షల రూపాయలు విలువ చేసే గ్రాసం అగ్నికి ఆహుతి అయినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉంటారు అనే అనుమానాలకు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఈ భారీ అగ్ని ప్రమాదంతో పెద్దవడుగూరు ఉలికిపాటుకు గురయ్యింది.



## సర్పంచ్‌కు ఘన సన్మానం..



**గాండ్లపెంట, ఏప్రిల్ 12(మనంన్యూస్) :** ఐదు సంవత్సరాల పాటు మండలంలోని తుమ్మల బైలు పెద్ద తండా గ్రామ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన భూక్య రవి నాయక్ కు ఆదివారం తండావాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలపాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన సర్పంచ్ కు ఈనెల రెండవ తేదీకి సర్పంచ్ పదవి కాలం ముగిసింది. దీంతో గ్రామస్తులు సర్పంచ్ రవి నాయక్ కు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభలో సర్పంచ్ గా సేవలందించిన రవి నాయక్ కు దృశ్యాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూర్ భాషలకు ప్రభుత్వం న్యాయం చేయాలి

### రాష్ట్ర అధ్యక్షుడు ఓ.రసూల్



**ముదిగుబ్బ, ఏప్రిల్ 12 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం నూర్ భాషలకు అన్ని విధాలా న్యాయం చేయాలని వైసిపి విభాగపుఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఓ.రసూల్ డిమాండ్ చేసారు. ఆదివారం ముదిగుబ్బలోని కో అప్షన్ సభ్యుడు చిన్న బాలముని నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, వృత్తి పరంగా ఇలా అన్ని రంగాల్లో బాగా వెనుకబడి వున్న దూదేకుల కులస్థులను ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే నూర్ భాష కులస్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఆగష్టు 15 లోగా నిధులను కేటాయించకుంటే సంఘం తరపున పెద్ద ఎత్తున విజయవాడలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి వున్నారని గుర్తు చేసారు. ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. అలాగే రాష్ట్ర రాజధాని విజయవాడలో నూర్ భాష పిల్లలు ఉన్నత చదువుల కోసం, వారి తల్లిదండ్రుల వసతి కోసం ఒక ప్రత్యేక విడిది భవనాన్ని నిర్మించి ఇవ్వాలన్నారు.తామునూర్‌భాషకులస్థుల కోసం ఉన్నామ న్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే తాము వారికి అండగా ఉంటామన్నారు. కో ఆప్షన్ సభ్యుడు బాలముని మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చినా తాము వైసిపి పార్టీని నమ్ముకుని ఉన్నామన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీని అంటి పెట్టుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. ముందు నుండి పార్టీనే నమ్ముకుని పార్టీ జెండా మోస్తూ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉన్నామన్నారు. కొందరు ఏ కష్టం చేయకపోయినా ముందుండి అన్ని తామే చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని, ఇది తమఎంతోబాధ కలిగించిందని ఆవేదన చెందారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్న కూడా పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం నాయకులు చిన్న ముస్కిన్, రెడ్డప్ప, నిసార్, బాదుల్లా, మాస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వివాహ శుభ కార్యక్రమానికి హాజరైన విశ్వ



**కూడేరు ఏప్రిల్ 12 (మనంన్యూస్) :** మండల పరిధిలోని మరుట్ల 3వ కాలనీలోని కూడేరు మండల సింగిల్ విండో డైరెక్టర్ నల్ల బోతుల సత్య నారాయణ ఏకైక పుత్రిక తేజశ్రీ ఓబులపతి వివాహ శుభ కార్యానికి వైఎస్ఆర్సిపి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూటీ వైస్ ఎంపీపీ దేవా వీరన్న మల్లికార్జున వైఎస్ఆర్సిపి నాయకులు నరసింహులు ఇప్పేరు గ్రామ కమిటీ అధ్యక్షుడు వన్నూరు స్వామి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# విషపు కోరల్లో మామిడి పండ్లు



**గార్లదిన్నె మార్చి 12 మనంన్యూస్ :**
వేసవి వచ్చిందంటే చాలు.. నోరూరించే మామిడి పండ్ల కోసం చిన్నా పెద్దా తేడా లేకుండా ఎదురుచూస్తుంటారు. ప్రకృతి ప్రసాదించిన ఈ మధురమైన ఫలం ఇప్పుడు రసాయనాల కోరల్లో చిక్కుకుంది. పండు రంగు చూసి మురిసిపోతే.. లోపల దాగి ఉన్న విషం ప్రాణాల మీదకు తెస్తోంది. నిషేధిత కార్బైడ్ దందా యథేచ్ఛగా సాగుతుండగా, సురక్షితం అని చెప్పే ఇథిలిన్ వాడకంలోనూ అక్రమాలు అలుముకుంటున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం సామాన్యుడి పాలిట శాపంగా మారుతోంది.

నిషేధిత 'కార్బైడ్'.. మృత్యువుకు షార్ట్‌కట్ !మామిడి సహజంగా పండటానికి 10 నుండి 12 రోజుల సమయం పడుతుంది. కానీ, మార్కెట్ డిమాండ్‌ను క్యాష్ చేసుకునేందుకు వ్యాపారులు కాల్షియం కార్బైడ్ అనే ప్రమాదకర రసాయనాన్ని ఆశ్రయిస్తున్నారు. మోసం ఇలా : పచ్చి కాయల మధ్య కార్బైడ్ పొట్లాలు ఉంచితే, అది విడుదల చేసే ఎసిటిలిన్ గ్యాస్ ద్వారా కేవలం 24 గంటల్లోనే కాయపసుపురంగులోకి మారుతుంది. గుర్తించడం ఎలా? : బయట చూడటానికి ఆకర్షణీయమైన పసుపు రంగులో ఉన్నా, లోపల మాత్రం గుజ్జు పచ్చిగా, పుల్లగా ఉంటుంది. సహజమైన సువాసన అసలే ఉండదు. ఆరోగ్యానికి ముప్పు : కార్బైడ్ వినియోగం వల్ల తలనొప్పి, వాంతులు, అలసట నుంచి మొదలై.. దీర్ఘకాలంలో జ్ఞాపకశక్తి తగ్గడం, నాడీ వ్యవస్థ దెబ్బతినడం మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది. ఇథిలిన్ ముసుగులో మరో దోపిడీ!కార్బైడ్ నిషేధం నేపథ్యంలో ప్రభుత్వం 'ఇథిలిన్ రైపెనింగ్ చాంబర్ల'ను ప్రోత్సహించింది. కానీ ఇక్కడే అసలు కథ మారుతోంది.చాంబర్లలో నిర్ణీత ఉష్ణోగ్రత ఉష్ణోగ్రత: 1824 తేమ: 9095%ఇథిలిన్ మోతాదు: 100 పి పి యం పాటించాలి.కానీ నిర్వహణ ఖర్చు తగ్గించుకోవడానికి వ్యాపారులు నాణ్యత లేని కెమికల్స్ వాడటం, అతి తక్కువ సమయంలో పండించేందుకు మోతాదుకు మించి గ్యాస్ నింపడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా 'సురక్షితం' అనుకున్న పండు కూడావిషతుల్యమవుతోంది. లాభాలే పరమావధి.. నిబంధనలు బేఖాతరు !ప్రభుత్వం సూచించిన శాస్త్రీయ పద్ధతులు ఉన్నప్పటికీ అమలు ఎందుకు కావడంలేదంటే సమాధానం ఒక్కటే.. అతి తక్కువ ఖర్చుతోఎక్కువ లాభం పొందాలనే ఆశ . ఎథిఫోన్ స్ప్రే: నీటిలో కలిపి పండ్లపై చల్లడం ద్వారా త్వరగా పండుతాయి. అయితే మోతాదు దాటితే ఇది కూడా ప్రమాదకరమే.సహజ పద్ధతులు: గడ్డి, వేపాకులు,పేపర్లలోఉంచి పండించడం సురక్షితం. కానీ దీనికి సమయం పట్టడం, పండ్లు దెబ్బతినే అవకాశం ఉండటంతో వ్యాపారులు వీటిని పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం.. ఎవరికి లాభం?పండ్ల మార్కెట్లలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు కేవలం మొక్కుబడి వ్యవహారంగా మారాయన్న విమర్శలువస్తున్నాయి. నిషేధిత కార్బైడ్ యథేచ్ఛగా మార్కెట్లోకి ఎలా వస్తోంది? రైపెనింగ్ చాంబర్లలో



- నిషేధిత రసాయనాలతో పండ్ల రారాజుపై మాఫియా పంజా
- అధిక లాభాల కోసం ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న వ్యాపారులు..
- నిషేధిత కార్బైడ్, అధిక ఇథిలిన్‌తో రాత్రికి రాత్రే మామిడి పండ్ల పక్వం



నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని చూసే నాథుడెవరు? కేవలం నమూనాలు సేకరించి చేతులు దులుపుకోవడం వల్ల ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారుతోంది. వినియోగదారులకు సూచనలు : వీటిని గమనించండి! రంగు : పండు మొత్తం ఒకే రంగులో అంటే ముదురు పసుపు మెరిసిపోతుంటే అది కార్బైడ్ అయ్యే అవకాశం ఉంది. సహజంగా పండిన పండు అక్కడక్కడా ఆకుపచ్చ ఛాయలతో ఉంటుంది.స్పర్శ : బయట మెత్తగా ఉండి, నొక్కినప్పుడు లోపల గట్టిగా ఉంటే అది కృత్రిమంగా పండించినట్టే. రుచి: పండు తిన్నప్పుడు నోరు కాలినట్లు అనిపించినా, వింత రుచి వచ్చినా అది ప్రమాదకరం. ముందు జాగ్రత్త అవసరం : పండ్లను తినే ముందు కనీసం 15-20 నిమిషాల పాటు ఉప్పు నీటిలో నానబెట్టి, బాగా కడిగి వాడుకోవడం ఉత్తమం.మామిడి పండు మన సంస్కృతిలో, వేసవి జ్ఞాపకాల్లో ఒక భాగం. కాసుల వేటలో పడి ఆ మధుర ఫలాన్ని 'విష గుళిక'గా మార్చడం క్షమించరాని నేరం. ప్రభుత్వంఇప్పటికైనా కఠినచర్యలు చేపట్టి, మార్కెట్ల లో నిరంతర నిఘా ఉంచాలి. లేకపోతే రేపటి తరం ప్రకృతి ఇచ్చే తియ్యందనానికి బదులు, రసాయనాల రోగాలనే రుచి చూడాల్సి వస్తుంది!

**జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు**

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసిన సంకారపు జయశ్రీ

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 12 మనం న్యూస్ :** ఢిల్లీలోని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఏప్రిల్ 16న జరగనున్న మహిళ రిజర్వేషన్ సవరణ బిల్లుకు అత్యంత కీలకము కానున్నది. చారిత్రాత్మకమైన ఈ బిల్లును ఆమోదింప చేయడమే లక్ష్యంగా నేడు బిజెపి అధిష్టానం సంసిద్ధంగా ఉంది. మహిళా సాధికారత దిశగా మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ అడుగులపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటువంటి సమయంలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీల యొక్క డిమాండ్లు సమస్యలను ఒక వినతి పత్రం ద్వారా వారు అందజేశారు. అనంతరం సంకారపు జయశ్రీ మాట్లాడుతూ 33 శాతంమహిళలకుఅవకాశం ఉన్నందున, ఇందులో బీసీల వాటా ఎంత అని అడగడం జరిగిందని, ఈ విషయంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అడగాలని విన్నవించడం జరిగిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళల జనాభా 50 శాతం కు పైగా ఉన్నామని, రాబోయే రోజుల్లో చట్టసభల్లో చక్కటి అవకాశం వస్తుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు 33 శాతము రిజర్వేషన్ ప్రకటించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ



కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు. కానీ ఈ రిజర్వేషన్ బిల్లులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించాల్సిన అవసరం అనగా బీసీల వాటాలో ఒక ప్రకటన ఇవ్వాలని తాము అడగడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలోనే గత సంవత్సరం జిల్లాల వారీగా ధర్నాలు, ఒకరోజు నిరాహార దీక్షలు చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. లోక్సభలో ఏప్రిల్ 16వ తేదీన ప్రవేశపెట్టే ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు శాశ్వత ప్రాతిపతకాన ఉండే విధంగా న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశంలోని ఎంపీలు అందరూ కూడా మహిళ బిల్లు 33 శాతం రిజర్వేషన్ విషయంలో సుముఖత చూపుతున్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలు 70 శాతం ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ద్వారా 33 శాతం కోటాలో బీసీ మహిళలకుప్రాధాన్యతఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తప్పక న్యాయం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# సర్పంచ్ కు ఘన సన్మానం

**గాండ్లపెంట, ఏప్రిల్ 12(మనం న్యూస్) :** ఐదు సంవత్సరాల పాటు మండలంలోని తుమ్మల బైలు పెద్ద తండా గ్రామ సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన భూక్య రవి నాయక్ కు ఆదివారం తండావాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలపాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన సర్పంచ్ కు ఈనెల రెండవ తేదీకి సర్పంచ్ పదవి కాలం ముగిసింది. దీంతో గ్రామస్తులు సర్పంచ్ రవి నాయక్ కు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభలో సర్పంచ్ గా సేవలందించిన రవి నాయక్ కు దృశ్యాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లాలోని కలెక్టరేట్‌లో నేడు “రెవెన్యూ క్లినిక్స్” ఏర్పాటు

## -జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



**పుట్టపర్తి ఏప్రిల్12 మనం న్యూస్ :** ఈనెల 13న సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో “రెవెన్యూ క్లినిక్స్” కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుందని,ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

# కుందుర్పిలో కంప చెట్లలుతో పెరుకో పోయిన మండ్లీ చెరువు

- –అక్రమణకు గురిఅవుతున్న కట్టా కాలువ – ఇలా అయితే చెరువులోపలికి వర్షం నీరు ఎలా వస్తాయి
- –చెరువు లోతట్టు స్థలంను అన్యాక్రాంతం
- –చెరువు లోతట్టు ప్రాంతంలో వెలసిన కంప చెట్లు తొలగించేలా చర్యలు తీసకొండి
- –గ్రామంలోకి వస్తున్న వన్య మృగాలు –పట్టించుకోనేవారు మృగ్యం
- –తీవ్ర భయాందోళనలో గ్రామస్తులు –మండలీ చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు రామమూర్తి



**అనంతపురం,(కుందుర్పి) , ఏప్రిల్ 12 మనంన్యూస్ :** కుందుర్పిలో మండ్లి చెరువు వెలసినది. క్రమంలోనే చెరువులో కంపచెట్లలుతో పూర్తిగా పెరుకొని పోయాలా నిండికొని పోయింది. తద్వారా రానున్న వర్షాకాలం దృష్ట్యా చెరువులోనికి వర్షపు నీరు రావాలంటే ఇబ్బందిగా నెలకొంది. వాస్తవంగా చిన్న కొండ దగ్గరగా ఉన్న కొండలోని నీరు ఈ చెరువులోకి చేరేది. అయితే చిన్న కొండ కట్ట కాలువ ద్వారా వచ్చే నీరు కట్టు కాలువను కొందరుచే ఆక్రమణకు గురైందని ప్రజలలో ఆరోపణలు వున్నాయి. ఫలితంగా ఆక్రమణకు గురి అవుతున్న చిన్న కొండ కాలువ కట్టను పరిరక్షించే వారే కరువయ్యారు అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఇలా అయితే చెరువు లోపలికి వర్షపు నీరు ఎలా చేరుతాయి పలువురు సాగు నీటి అధికారులును గ్రామస్తులు సూటిగా ప్రశ్నించారు. గ్రామంలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాకు కాదు ఏది అనర్హం అన్న రీతిలో ఆక్రమణదారులు ఆక్రమణలకు గురవుతూనే ఉన్నాయి అని గ్రామస్తులు మనం సీనియర్ విలేకరితో వాపోయారు. కుందుర్పి గ్రామంలో సర్వే నంబర్ 290-1 ,290-2లలో 248 ఏకరాల 48సెంట్లు విస్థిర్ణం కలదు. అందులో 199ఏకారాలు సాగు భూమి కలదు. చెరువు లోతట్టు ప్రాంతంలో సుమారు 20-25ఏకరాలు స్థలంను పలువురు స్వార్థ పరులుచే అన్యాక్రాంతం అయిందని రైతులు, గ్రామస్తులులో ఆరోపణలు వున్నాయి. ఇంతకుముందు చెరువులో లోతట్టు ప్రాంతం ఆక్రమణలకు గురైందని పత్రికలలో వార్తలు వచ్చిన అధికారి యంత్రాంగంలో స్పందన లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలి చెరువులో వన్యమృగాలు సంచారం నానాటికి అధికమైంది. మృగాలకు చెరువు ప్రాంతం ఆవాసంగా మారింది. తద్వార గొర్రెల మందలపైన వన్య మృగాలు దాడి చేసి గొర్రెలను చంపేస్తున్నాయి అని పలువురు గొర్రెల కాపరులు, గ్రామ ప్రజలు తెలిపారు. అడవి జంతువులు అలాగే ఉరిలోకి వస్తున్నందున ఏ సమయంలో జంతువులు ఏం చేస్తాయో అని ప్రజలు తీవ్ర భయందోళన గురువుతున్నారు. చెరువులో విపరీతంగా పేరుకుపోయిన కంపచెట్లను తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, చెరువుకట్టు ఆయకట్టు దారు రైతులు అధికారులును కోరుతున్నారు. ఈ విషయం పైన కుందుర్పి మండ్లీ చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడు, పి,రామమూర్తిని విలేఖరి ఈ విషయంపై వివరణ కోరగా . మండలీ చెరువులో కంప చెట్లను పెరుకోపోయిన మాట వాస్తవం అన్నారు. అదేవిధంగా చెరువు లోకి వర్షపు నీరు చిన్న కొండ కట్టా కాలువ ద్వారా ఇంతకమునుపు చేరేవని వివరించారు. ప్రస్తుతం ఆ నీరు చేరి దారి లేదు. అంతేకాకుండా చెరువులో కంపు చెట్లు విపరీతంగా పెరిగిపోగా అడవి మృగాలకు నివాసంగా మరి, మృగాలు అడవి నుంచి గ్రామంలోకి సంచరిస్తున్నాయని, దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సాగునీటి సంఘం అధికారులు వెంటనే స్పందించి కంపు చెట్లు తొలగించేలా చర్యలు తీసుకోవాల్సింది ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. చెరువులో చెట్లు లేకపోతే రైతులు సారవంతమైన వండ్రు మట్టిని పొలాల్లోకి ట్రాక్టర్ల ద్వారా చేరి వేసుకునేవారు. అంతేకాకుండా చెరువు లోతట్టు ప్రాంతంలో పెద్ద పెద్ద గుంతలు తవ్వితే ఆ గుంతలలో నీరు పుష్కలంగా నిలవడానికి దోహదపడేవి. ఇప్పటికైనా సాగినీటి సంఘం అధికారులు వెంటనే స్పందించి కుందుర్పి చెరువులో పేరుకుపోయిన కంపచెట్లను తొలిగించేందుకు చర్య తీసుకోవాలని ఆగ్రామ ప్రజలు, సాగునీటి సంఘం , సభ్యులు, రైతులు కోరుకుంటున్నాము.





# మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం

**గోరంట్ల ఏప్రిల్ 12 మనం న్యూస్ :** బూదిలి పంచాయితీ మాజీ సర్పంచ్ రామాంజనేయులు తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు సంయుక్తంగా మాట్లాడుతూ... మాజీ సర్పంచ్ రామాంజనేయులు సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన కాలంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య వంటి రంగాలలో గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని,. ఆయన నాయకత్వం, నిబద్ధత, సేవాభావం గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు క్రిష్టప్ప, మూర్తి, నాగరాజు, రాము తదితరులు రామాంజనేయులు ని శాలువాతో కప్పి, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, గ్రామ అభివృద్ధికి ఆయన చూపిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రామాంజనేయులు భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# బొమ్మన శ్రీరామ్ రెడ్డికి శుభాకాంక్షలు

– దాసరి వెంకటరమణ



**శింగనమల ఏప్రిల్ 12 మనంన్యూస్:** శింగనమల మండలం వైయస్సార్ పార్టీ మాజీ సింగల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామ్ రెడ్డికి స్టేట్ రైతు విభాగ జనరల్ సెక్రెటరీగా ఎంపిక కావడంతో తన నివాసానికి వెళ్లి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన దాసరి వెంకటరమణ మరియు నాగులగుడ్డం గ్రామానికి చెందిన మాజీ డీలర్ ఆది. ఈ సందర్భంగా దాసరి వెంకటరమణ మాట్లాడుతూ ఈరోజు మనందరికీ అత్యంత సంతోషకరమైన రోజు. ప్రజల పట్ల, పార్టీ పట్ల నిరంతరం అంకితభావంతో పనిచేసిన మన ప్రియతమ నాయకులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి కి నూతనంగా పదవి బాధ్యతలు అప్పగించడం మనందరికీ గర్వకారణం. వారి కష్టానికి, నిబద్ధతకు దక్కిన సరైన గుర్తింపు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యోగేందర్ రెడ్డి మురళి గంగాధర చందు ఆది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**కుందుర్పి ఏప్రిల్ 12, మనంన్యూస్ :** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏనుములదొడ్డి గ్రామ పంచాయతీ లోని రుద్రంపల్లి గ్రామానికి చెందిన కురుబ, మహాలింగ అనే అన్నదాత ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనతో ఆ రుద్రంపల్లిలో విషాద చాయలు అలుమకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే అన్నదాత అయిన మహాలింగ తన చిలగడదుంప పంటను పండించారు. ఈ క్రమంలోనే పండిన ఈ పంటను బొలేరో వాహనంలో లోడ్ చేసి హైదరాబాద్‌కు తరలిస్తుండగా, మార్గ మధ్యంలో శనివారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో కర్నూలు సమీపంలో ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో మహాలింగ అక్కడికక్కడే మృత్యువాత పడడంను తీవ్ర విషాదాన్ని కలిగించింది. మృతుడి తల, ముఖానికి బాగలకు తీవ్రత రక్త గాయాల అయినట్టు తెలుస్తుంది. ఆగ్రామ స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## రౌడీ షీటర్లు, చోరీల్లో గత చరిత్ర కలిగిన పాత నేరస్తులకు కౌన్సెలింగ్



**పుట్టపర్తి ఏప్రిల్ 12 మనం న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ.. చోరీల నియంత్రణకు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ వినూత్న శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా చోరీలను అరికట్టే విధంగా పోలీసులకు ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు. గతంలో చోరీలకు పాల్పడిన పాత నేరస్తుల యొక్క ప్రవర్తన వారు ప్రస్తుత ఎటువంటి జీవనం సాగిస్తున్నారు. అన్న కోణంలో నిత్యం వారిపై నిఘా పెట్టే విధంగా పోలీసులు అధికారులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగా ప్రతి వారంలో ఒక్కరోజు పోలీస్ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. అందులో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా పాత నేరస్తులతో పాటు ,రౌడీ షీటర్లు సైతం పోలీస్ స్టేషన్లో పిలిపించి కౌన్సిలింగ్ చేస్తున్నారు.నేర ప్రవృత్తితో పాటు, చోరీలకు, పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## 19న ప్రజా నేత, మాజీ ఎమ్మెల్యే సంస్మరణ సభ

### –హనుమంతన్న సంస్మరణ సభకు అందరికీ సాదర ఆహ్వానం.

**కుందుర్పి ఏప్రిల్ 12 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజానేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, దివంగత ఉన్నం, హనుమంతరాయ చౌదరి ఈనెల 19న కళ్యాణ దుర్గం హిందూపురం రోడ్డులో ఉదయం 11గంటలకు సంస్మరణ సభ నిర్వహిస్తామని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్,,వున్నం, మారుతి చౌదరి చెప్పారు. ఈ క్రమంలోనే ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు సాదర ఆహ్వానం పలికారు.తద్వార మండల కేంద్రమైన కుందుర్పిలో ఆయన సందర్శించి టిడిపి కార్యకర్తలు నాయకులకు సంస్కరణ సభ ఆహ్వాన పత్రాలను అందజేశారు. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తూ, అందరి మంచి కోరే మనసున్న మహామనిషిగా, జనహృదయ నేతగా పేరుగాంచిన మన పెద్దాయన హనుమంతరాయ చౌదరి గత నెల మార్చి 21న 2026 తనువు చలించిన విషయం విదితమే. టి.డి.పి పార్టీ అభ్యున్నతికి, కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రగతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న సంస్మరణ సభకు బంధుమిత్రులు, అభిమానులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించాలని ఆయన కోరారు.



## పాస్‌పోర్ట్ మిస్సింగ్.. పోలీసులకు ఫిర్యాదు

**హిందూపురం (మనం న్యూస్) ఏప్రిల్ 12:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని హుస్సేన్‌పూర్ గ్రామానికి చెందిన హెచ్. ఆజామ్ తన పాస్‌పోర్ట్ మిస్సయిన ఘటనపై పోలీసులను ఆశ్రయించారు. ఆజామ్ తెలిపిన వివరాల ప్రకారం, ఆటోనగర్ నుండి రహమత్పూర్ మధ్య ఉన్న హైవే రోడ్డులో ప్రయాణిస్తున్న సమయంలో పాస్‌పోర్ట్ తప్పిపోయినట్లు అనుమానిస్తున్నారు. ఈ మేరకు హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాస్‌పోర్ట్ వంటి ముఖ్యమైన పత్రం మిస్సవడంతో ఆజామ్ ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎవరికైనా ఆ పాస్‌పోర్ట్ దొరికినట్లయితే దయచేసి హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు లేదా పాస్‌పోర్టులో ఉన్న చిరునామాకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు కూడా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఇలాంటి ముఖ్యమైన డాక్యుమెంట్లు దొరికినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు అందజేయాలని కోరుతున్నారు.








## అభివృద్ధి పనులను పరిశీలించిన టిడిపి నాయకుడు దేవినేని నవీన్

**కళ్యాణదుర్గం టౌన్ ఏప్రిల్ 12 మనం న్యూస్:** ఎమ్మెల్యే అమిలినేని స్వంత నిధులతో జరుగుతున్న వాల్మీకి, గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాల ఏర్పాటు పనులును పరిశీలన కళ్యాణదుర్గం పట్టణంలో జిల్లాలో ఎక్కడా లేని విధంగా మహర్షి వాల్మీకి కాంస్య విగ్రహ ఏర్పాటును ఎమ్మెల్యే అమిలినేని తన స్వంత నిధులు 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న పనులను పరిశీలించి పలు సూచనలు





చేసి పనులను వేగంగా త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించి, అనంతరం గాంధీ కూడలిలో మాహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాల ఏర్పాటు స్థలంలో ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసేలా కొలతలు వేయించి పనులు ప్రారంభించాలని సూచించిన టీడీపీ నాయకుడు దేవినేని నవీన్ గ. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు మాదినేని మురళి, అనుంపల్లి వెంకటేషులు, శ్రీనివాసులు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

## బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి

**కళ్యాణదుర్గం టౌన్ ఏప్రిల్ 12 మనం న్యూస్ :** పరిమళ దంపతులు అతిథులకు 'కాకినాడ ఖాజా'తో ప్రత్యేక విందు కళ్యాణదుర్గం పట్టణంలోని పార్వతి నగర్లో ఆదివారం సందడి వాతావరణం నెలకొంది. బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జి.కె. కృష్ణమూర్తి – పరిమళ దంపతులు తమ నూతన గృహ నిర్మాణానికి అత్యంత వైభవంగా శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పునాది వేడుక నేడు అత్యంత శుభప్రదమైన రోజు కావడంతో, కృష్ణమూర్తి దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. పురోహితుల వేద మంత్రాల సాక్షిగా నూతన ఇంటికి ఫౌండేషన్ పునాది వేశారు. తమ కలల సౌధాన్ని నిర్మించే ఈ పవిత్ర కార్యాన్ని దైవ చింతనతో, భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బంధువులు, స్నేహితులు మరియు స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన అతిథుల కోసం కృష్ణమూర్తి దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా, తూర్పు గోదావరి జిల్లా ప్రత్యేకం తెలుగువారికి ఎంతో ఇష్టమైన నోరూరించే 'కాకినాడ ఖాజా'ను ప్రత్యేకంగా తెప్పించి వడ్డించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ తియ్యని ఆతిథ్యం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూతన గృహ నిర్మాణాన్ని ప్రారంభించిన కృష్ణమూర్తి దంపతులకు బంధుమిత్రులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఇల్లు సకల శుభాలను, సుఖసంతోషాలను చేకూర్చాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరికీ కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిడిపి సీనియర్ నాయకుడు వారధి నాగభూషణ ను పరామర్శ

### -తెలుగుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ

**బుక్కపట్నం ఏప్రిల్ 12 మనం న్యూస్ :** బుక్కపట్నం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వారధి నాగభూషణ ఇటీవల అనారోగ్యానికి గురై కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతూ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ నాగభూషణ నివాసానికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను కచ్చితంగా పాటిస్తూ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ఆరోగ్యం త్వరగా మెరుగుపడి మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని అభిలషించారు. వారధి నాగభూషణ పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, పార్టీ అభివృద్ధికి ఆయన అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ భాష, ఈశ్వర్, నారాయణ తదితరులు పాల్గొని నాగభూషణ కి ధైర్యం చెప్పారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తమ మద్దతును తెలిపారు.



## ఆశా భోస్లే మరణం సంగీత లోకానికి తీరని లోటు



**గోరంట్ల ఏప్రిల్ 12 మనం న్యూస్:** భారతీయ సంగీత ప్రపంచంలో అపార కీర్తి గడించిన ప్రముఖ గాయని ఆశా భోస్లే (92) కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణం భారతీయ సినీ సంగీత రంగానికి తీరని లోటుగా నిలిచింది. 1933 సెప్టెంబర్ 8న మహారాష్ట్రలోని సంగ్లీ ప్రాంతంలో జన్మించిన ఆశా భోస్లే చిన్న వయస్సులోనే సంగీతంపై ఆసక్తి పెంచుకుని, అనంతరం భారతీయ సినీ సంగీత రంగంలో అగ్రగామిగా ఎదిగారు. ఆమె తన స్వరంతో అనేక భాషల్లో వేలాది పాటలు పాడి కోట్లాది అభిమానుల మనసులను గెలుచుకున్నారు. ప్రఖ్యాత గాయని లతా మంగేష్కర్ సోదరిగా సంగీత కుటుంబంలో పుట్టిన ఆశా భోస్లే, తన ప్రత్యేకమైన గాన శైలితో స్వతంత్ర గుర్తింపును సంపాదించుకున్నారు. గజల్, పాప్, క్లాసికల్, ఫిల్మ్ సాంగ్స్ వంటి అనేక శైలుల్లో ఆమె ప్రతిభను చాటుకున్నారు. తన విశిష్ట గాన ప్రతిభకు గుర్తింపుగా ఆమె ఏడుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుచుకోగా, రెండుసార్లు జాతీయ ఉత్తమ గాయని అవార్డులు అందుకున్నారు. 2000 సంవత్సరంలో భారతీయ సినీ రంగంలో అత్యున్నత గౌరవమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోవడం ద్వారా ఆమె సాధించిన కీర్తి మరింత పెరిగింది. అదేవిధంగా 2008లో దేశంలోని రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మ విభూషణ్ ను కూడా ఆమె అందుకున్నారు. ఆశా భోస్లే గానం ఎన్నో దశాబ్దాల పాటు సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేసింది. ఆమె పాటలు నేటికీ శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. యువ గాయకులకు ఆమె ఒక ప్రేరణగా నిలిచారు.ఆమె మరణవార్త తెలిసిన వెంటనే సినీ, సంగీత, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసారు.